

# హాస్య వల్లరి



## నెలనెలా నవ్వుల పండగ

## మల్లాది వెంకటకృష్ణమూర్తి స్పెషల్

**ఒకతనికి** గుర్రాల పిచ్చి. చీరాల్లో అందరూ స్కూటర్లమీదా, సైకిల్ రిక్షాలమీదా తిరుగుతుంటే ఇతగాడు గుర్రం స్వారీచేస్తూ తిరిగేవాడు.

ఓ జాకీ గుర్రాన్ని అమ్మబోతున్నాడని తెలియగానే అతనా జాకీ దగ్గరకి వెళ్ళి గుర్రాన్ని చూశాడు. అది ఎంతో అందంగా, అద్భుతంగా ఉంది. బేరం కుదిరాక చెప్పాడు జాకీ, ఆ గుర్రం పేరు గాడ్ అని.

''ఈ గుర్రానికి ఓ ప్రత్యేకత ఉంది. ఇంగ్లీష్ లో మాట్లాడితే అర్థం చేసుకుంటుంది గుర్రం నడవాలంటే ‘గో గాడ్‘ అనాలి. ఆగాలంటే ‘స్టాప్ గాడ్‘ అనాలి''

''గుర్రం వేగంగా పరిగెత్తాలంటే ఏం మాట్లాడాలి?'' అడిగాడతను.

''థాంక్‌గాడ్ అంటే చాలు'' వివరించాడతను.

గుర్రాన్ని కొన్నాక జాకీ చెప్పిందాంట్లో ఎంత నిజం ఉందా అని పరీక్షించదలిచాడు. గుర్రాన్ని ఎక్కి ;గో గాడ్‘ అన్నాడు. అది నడవసాగింది. ‘స్టాప్ గాడ్‘ అనగానే అది ఆగింది. ‘థాంక్ గాడ్‘ అనగానే ఇంకా వేగంగా పరిగెత్తసాగింది. అకస్మాత్తుగా దారిలో కొండా అంచు క్రింద పెద్దలోయ కనబడింది. వెంటనే అతను ‘స్టాప్ గాడ్‘ అని అరిచాడు. గుర్రం ముందు కాళ్ళు సరిగ్గా కొండ అంచుకి చేరుకోగానే ఆగిందది. భయంతో పట్టిన చెమటని తుడుచుకుని చెప్పాడు అతను తలెత్తి ఆకాశం వంకచూసి

''థాంక్ గాడ్'' అన్నాడు.

గుర్రంతో సహా ఆయన ఆ లోయలో పడి మరణించాడు.



# చౌచౌ... ఏరుకొచ్చిన నవ్వులు

“ అయ్యో అదేమిటి అలా ముఖం వేలాడేసుకొచ్చారు ఇప్పుడు గనక చపాతీ, కోడికుర్మా, రసం ఓ పట్టు పట్టారంటే నీరసం దెబ్బకు ఎగిరిపోతుంది" ఉత్సాహంగా అంది భార్య.

"నిజమేగానీ నిన్ను హోటల్‌కి తీసుకుపోయే ఓపికలేదు నాకిప్పుడు. ఆఫీసులో బాగా అలసిపోయాను" విచారంగా చెప్పాడు. భర్త.

"ఏమండీ! రేపు మన మ్యారేజ్‌డే కదా. ఈ సందర్భంగా మన ఫారంలోంచి ఓ రెండు కోళ్ళను తెచ్చి కోద్దామా?" అంది భార్యామణి.

"ఎప్పుడో జరిగిన పొరపాటుకు జీవులను శిక్షించడమెందుకు ఇప్పుడు" తేల్చేశాడా భర్త.

"ఓ ఫైవ్ ఉంటే సర్దుగురు, ఫస్టుకిచ్చేస్తా!"

"ఇచ్చేవాణ్ణే. కాని అప్పు ఇస్తే స్నేహం తగ్గిపోతుందంటారు పెద్దలు."

"నిజమేననుకో. కాని మనం మరీ అంత మంచి స్నేహితులమేమీ కదుకదా! ఫర్వాలేదనుకుంటానులే."

జపాన్ వచ్చిన ఓ విదేశీయుడు ఓ బార్‌లో దూరి అక్కడి మద్యం 'సాకే'కి ఆర్డరిచ్చాడు. వెయిటర్ అందించిన 'సాకే' ఓ గుటక తాగి తాపీగా వెనక్కి వాలాడు.

ఆ వెంటనే ఉలిక్కిపడి లేచి "అబ్బ! ఒక్క గుటక తాగేటప్పటికే ప్రపంచమంతా కదిలిపోతున్నట్లుంది. మీ డ్రింక్ గొప్పదండీ" అన్నాడు కంగారుపడుతూ.

"కాదు. ఇప్పుడే చిన్న భూకంపం వచ్చిందిలెండి" హడావిడిగా చెప్పాడు వెయిటర్.

పోలీసు స్టేషన్‌లో ఫోను మోగింది. ఎవరో స్త్రీ గాభరాగా మాట్లాడుతోంది "దొంగ, దొంగ త్వరగారండి" అంటోంది.

ఎస్.ఐ ప్రశ్నించాడు "ఎక్కడ?"

"మా ఇంట్లో"

"అదికాదు. ఇల్లెక్కడని"

"వరండాలో దూకుతున్నాడు. అర్జంటుగా రండి సార్"

"అదిసరే, మీ ఇంటికి మేమెలా రావాలి?"

"మీ దగ్గర జీపు ఉంటుందిగా."

ఓ నిర్మాత సమీక్షకునితో “మీరెప్పుడైనా సినిమా తీశారా? సినిమా తీయలేని మీరు సినిమాలపై సమీక్షలేం రాయగలరు?" అన్నాడు ఆగ్రహంగా.

"నేను గుడ్లు పెట్టలేకపోయినా నాకు ఆమ్లెట్ గురించి కోడికంటే బాగా తెలుసు" అన్నాడు ఆ సమీక్షకుడు.

"నా చిత్రం చూశారా? ముగింపు చాలా బాగుందంటున్నారుకదూ, అందరూనూ" అనడిగాడో నిర్మాత.

"అవును సుమండీ! ముగింపు బ్రహ్మాండంగానే ఉందికానీ అది చాలా ఆలస్యంగా జరిగిందంటున్నారు" సెలవిచ్చాడు విలేకరి.

"సార్ మీ పర్సేమన్నా పోయిందా?" అడిగాడు బిచ్చగాడు.

"లేదే" అన్నాడు యువకుడు.

"ఒక్కసారి చూసుకోండి. ఎక్కడయినా పడిపోయిందేమో?"

"పర్సు జేబులోనే ఉంది లేవోయ్"

"హమ్మయ్య. అయితే ఓ పదిపైసలు ధర్మం చేయండి బాబూ!"

"నిన్న రాత్రి నేను వేసిన నాటకం చూసి ప్రేక్షకులు ఆశ్చర్యంతో నోరు వెళ్ళబెట్టారు తెలుసా?"

"అంతమంది ఒకేసారి నోరెలా వెళ్ళబెడ్తారు. బహుశా ఆవలింతలు వచ్చి ఉంటాయి."

రామారావు బార్‌లో బ్రాందీ తాగుతుండటం చూసి అబ్బురపడిన అప్పారావు "నీకు డాక్టర్ రోజుకి ఒక్క పెగ్గు మాత్రమే పుచ్చుకోమన్నాడు కదా" అనడిగాడు.

"నువ్వన్నది నిజమే నేనింతకుముందే నిన్నటి పెగ్ తాగేశాను. ఇప్పుడు రేపటిది, ఈరోజుది కలిపి రెండు పెగ్గులు పుచ్చుకుంటున్నాను" అన్నాడు రామారావు తూలుతూ.

COMMENTS